క్లుప్తంగా

తహసీల్దార్లుగా బాధ్యతల స్వీకరణ

కేసముద్రం: కేసముద్రం నూతన తహసీల్దార్‌గా సీహెచ్.నరేష్ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. స్థానిక ఎస్సై తిరుపతి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

నెల్లికుదురు తహసీల్దార్‌గా భగవాన్‌రెడ్డి

నెల్లికుదురు: భద్రాద్రి కొత్తగూడెం బూర్గంపాడు మండలంలో తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తు ఎలక్షన్ బదిలీల్లో నెల్లికుదురు తహసీల్దార్‌గా భీమవరం భగవాన్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.

కొత్తగూడ తహసీల్దార్‌గా రమాదేవి

కొత్తగూడ: కొత్తగూడ తహసీల్దార్‌గా రమాదేవి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.

పెద్దవంగర తహసీల్దార్‌గా మహేందర్

పెద్దవంగర: పెద్దవంగర నూతన తహసీల్దార్‌గా వీరగంటి మహేందర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. రెవెన్యూ అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

సాక్షి ఎఫెక్ట్..

కురవి: మండలంలోని నేరడ గ్రామశివారు చెరువు ముందు తండాలో ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోగా, కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ట్రాన్స్‌కో అధికారులు శుక్రవారం ఏర్పాటు చేశారు. అయితే 'సాక్షి' దినపత్రికలో 'ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటులో అధికారుల నిర్లక్ష్యం' అనే శీర్షిక శుక్రవారం ప్రచురితమైంది. దీంతో స్పందించిన అధికారులు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ శారద, లైన్ ఇన్‌స్పెక్టర్ ఎం.జంపీరావు, లైన్‌మెన్ లక్ష్మీకాంతం, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ సంబురాలు

మహబూబాబాద్ రూరల్: సూరత్ కోర్టు రాహుల్ గాంధీకి ఈఏడాది మార్చి 23న విధించిన రెండు సంవత్సరాల జైలు శిక్షపై సుప్రీం కోర్టు స్టే ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా శ్రేణులు శుక్రవారం హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్ నాయక్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్న సీతారాములు, జిల్లా అధ్యక్షుడు వెన్నమల్ల వెంకటస్వామి పాల్గొన్నారు.

రూ.1,00,116 విరాళం



గూడూరు: మండల కేంద్రంలోని సనాతన శివాలయ అభివృద్ధికి శుక్రవారం ఏపూరు గ్రామానికి చెందిన శివ భక్తుడు, శ్రీ దుర్గామాత ఎర్త్ మూవర్స్ ఎండీ వాంకుడోతు వీరన్న నాయక్ రూ.1,00,116 ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ ఏపూరు రవీందర్‌రెడ్డికి విరాళంగా అందించారు. శివాలయ కమిటీ ప్రతినిధులు సన్మానించారు. కార్యక్రమంలో శివ, సాగర్, శ్రీనివాస్, నవీన్, సోమశేఖర్ పాల్గొన్నారు.

పంటల పరిశీలన

దోర్నకల్: భారీ వరదలు, వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. మండలంలోని మున్నేరువాగు పరివాహక ప్రాంతంలో తహసీల్దార్ బంజర, అమ్మపాలెం, వెన్నారం, ఉయ్యాలవాడ తదితర గ్రామాల్లో పర్యటించి వరదతో జరిగిన నష్టాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి శ్రీనివాస్, సంకటి వెంకటేశ్వర్లు, న్యూడెమోక్రసీ నాయకుడు నున్నా ఉపేందర్ పాల్గొన్నారు.

అభ్యసనా శక్తి పెరిగేలా బోధించాలి



దోర్నకల్: విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాల పెంపునకు ఉపాధ్యాయులు కృషి చేయాలని నోడల్ హెచ్‌ఎం, కోర్సు డైరెక్టర్ ఆంగోత్ లక్ష్మా కోరారు. స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌లో రెండోరోజు శిక్షణ కార్యక్రమంలో మ్యాథ్స్ సబ్జెక్టుపై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

సులభతరంలో బోధన చేయాలి

మహబూబాబాద్ అర్బన్: విద్యార్థులకు పాఠాలను సులభతరంలో అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు బోధన చేయాలని ఎఫ్ఎల్ఎన్ కోర్సు డైరెక్టర్, ఎంఈఓ పూల్‌చంద్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఏకశిల హోలిఏంజిల్ హైస్కూల్ శుక్రవారం ఉపాధ్యాయులకు గణితంపై ఎఫ్ఎల్ఎన్ శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో ఎఫ్ఎల్ఎన్ కోర్సు అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్ఆర్‌జీజీ మహేష్, పరిశీలకులు సదయ్య, డీఆర్పీలు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న యువతి మృతి

దోర్నకల్: దోర్నకల్ శివారు రాజుతండా చెందిన దీపిక(25) పురుగుమందు తాగి అపస్మారకస్థితికి చేరగా కుటుంబ సభ్యులు మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం రాత్రి మృతి చెందింది. వివరాలు తెలియాల్సి ఉంది.

జీపీ కార్మికుల ముందస్తు అరెస్టు

కేసముద్రం: కేసముద్రం, ఇనుగుర్తి మండలాలకు చెందిన 20 మంది జీపీ కార్మికులను శుక్రవారం ముందస్తు అరెస్టు చేసినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. మంత్రి దయాకర్‌రావు ఇళ్లు ముట్టడి ఉండగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా వారిని అరెస్టు చేసినట్లు తెలిపారు.

జీపీ కార్మికులకు అండగా కాంగ్రెస్

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచి పోరాడుతుందని కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో అరెస్టయిన జీపీ కార్మికులను ఆయన కలిసి సంఘీభావం తెలిపారు. జీపీ కార్మికులను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం బాధా కరమన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధ, పీసీసీ సభ్యుడు గుగులోతు దస్రూనాయక్ పాల్గొన్నారు.

దోర్నకల్..

దోర్నకల్: సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులను శుక్రవారం డోర్నకల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పంచాయతీ కార్మికుల చలో అసెంబ్లీ సందర్భంగా తెల్లవారుజామున అదుపులోకి తీసుకుని మధ్యాహ్నం విడిచిపెట్టారు.

కురవిలో..

కురవి: మండలంలోని జీపీ కార్మికులను కురవి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కార్యక్రమంలో మంజూర్‌అలీ, సోందూ తదితరులు ఉన్నారు.



కేసముద్రం: జీపీ కార్మికులకు సంఘీభావం తెలుపుతున్న బలరాంనాయక్



కురవి పోలీసుల అదుపులో..



దోర్నకల్: పోలీసుల అదుపులో పంచాయతీ కార్మికులు



నెల్లికుదురు: పోలీస్‌స్టేషన్‌లో..

గార్ల: గార్లలో జీపీ కార్మికులను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

నెల్లికుదురు: జీపీ కార్మికులను పోలీసులు అరెస్టు చేస్తు అడ్డుకోవడం సిగ్గుచేటని సీఐటీయూ జిల్లా నాయకుడు పెరుమాండ్ల బాబు గౌడ్, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు ఇరుగు అనిల్ విమర్శించారు. శుక్రవారం అరెస్టైన జీపీ కార్మికులకు సంఘీభావం తెలిపారు.

అక్రమ అరెస్టులను ఖండిస్తూ రాస్తారోకో

గార్ల: గార్లలో పంచాయతీ కార్మికుల అక్రమ అరెస్ట్‌లను ఖండిస్తూ శుక్రవారం గార్లలో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు రాస్తారోకో నిర్వహించారు. ఈ రాస్తారోకోను ఉద్దేశించి సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాసరావు మాట్లాడారు. కార్యక్రమంలో కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండ్ల అప్పిరెడ్డి, దస్తగిరి, శ్రీను, రాజేష్, సర్వయ్య, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

మరిపెడ రూరల్: తల్లిపాలే బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని మరిపెడ ఎంపీపీ గుగులోతు అరుణ అన్నారు. ప్రపంచ తల్లిపాల వరోత్సవాల్లో భాగంగా మండలంలోని గిరిపురం రైతువేదికలో నీలికుర్తి సెక్టార్ పరిధి ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీపీ గుగులోతు అరుణ, జెడ్పీటీసీ తేజావత్ శారద హాజరయ్యారు. ముందుగా గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేశారు. కార్యక్రమంలో సీడీపీఓ శిరీష, ఏసీడీపీఓ రాజ్యలక్ష్మి, సూపర్‌వైజర్ రాణి, గిరిపురం సర్పంచ్ జనార్దన్, ఉపసర్పంచ్ సుమలతసురేష్, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు



మరిపెడ రూరల్: వారోత్సవాల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీలు

తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం

గూడూరు: తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమని హోమియో వైద్యురాలు రజిత, సీడీపీఓ నీలోఫర్ అజ్మీ అన్నారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కల్పించారు. సర్పంచ్ రమేష్‌నాయక్ పాల్గొన్నారు.

పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి



మాట్లాడుతున్న రామ్మోహన్‌రెడ్డి

మహబూబాబాద్: ముందుగా మిషన్ భగీరథకు సంబంధించిన పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేయాలని మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం మిషన్ భగీరథ పనులపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. పెండింగ్ పనులతో అన్నిపనులు త్వరగా పూర్తి చేసి సమస్యలు లేకుండా చూడాలన్నారు. ప్రధానంగా లీకేజీల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. మిషన్ భగీరథతో రోడ్లు, ఇతరత్రా ధ్వంసమైన త్వరగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో కమిషనర్ ప్రసన్నరాణి, డీఈ సీహెచ్ ఉపేందర్, కౌన్సిలర్లు, మిషన్ భగీరథ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తిగత విషయాలు పోస్ట్ చేయొద్దు

మహబూబాబాద్ అర్బన్: పాఠశాల, కళాశాలలో, బస్టాప్, పని ప్రదేశాల్లో, ఇతర ప్రాంతాలలో ఎవరైన ఆకతాయిలు బాలికలను, మహిళలను వేధించినట్లయితే వెంటనే షీటీంను, పోలీస్ 100 నంబర్‌ను సంప్రదించాలని షీటీం ఎస్సై సునంద అన్నారు. జిల్లా కేంద్రంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో శుక్రవారం ఉమెన్ సేఫ్టీ, సెక్యూరిటీ క్యూఆర్ కోడ్, సైబర్ సెక్యూరిటీ, ఫోక్సో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ఎవరిని గుడ్డిగా నమ్మవద్దని, వ్యక్తిగత విషయాలను, ఫొటోలను సోషల్ మీడియాలో పోస్టులు చేయవద్దన్నారు. ఎవరైన బ్లాక్ మెయిల్ చేసినట్లయితే వెంటనే 87126 56935, 79011 42009 షీటీం వాట్సాప్ నంబర్‌ను సంప్రదించాలన్నారు.



మాట్లాడుతున్న ఎస్సై సునంద

సమస్యలు పరిష్కరించాలి

కేసముద్రం: వ్యవసాయ మార్కెట్‌లో పని చేస్తున్న కార్మికుల సమస్యలను అధికారులు పరిష్కరించాలని ఏఐసీటీయూ జిల్లా అధ్యక్షుడు కంచ వెంకన్న డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో ప్రత్యేకశ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర్‌రావుకు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వేల్పుల వెంకన్న, వీరస్వామి, వీరన్న, రాములు, లక్ష్మణ్, ఉప్పలయ్య, ఎల్లయ్య, బిచ్చానాయక్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం

మహబూబాబాద్ రూరల్: ఇటీవల కురిసిన అకాల వర్షానికి కురవి మండలం నేరడ గ్రామానికి చెందిన కొత్త వెంకన్న ఇల్లు మొత్తం కూలిపోగా వాసవి క్లబ్ కపుల్స్ ఆధ్వర్యంలో శుక్రవారం రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ కపుల్స్ అధ్యక్షుడు ఈగ శ్రీనివాస్ ఐఈసీ ఆఫీసర్ గోల్డెన్ స్టార్ మాలే యోగేశ్వరరావు, ఇంటర్నేషనల్ కోఆరినేటర్ ఇమ్మడి కృష్ణమూర్తి, సెక్రెటరీ సదాశివుడు, ట్రెజరర్ మాలే నవీన్, సభ్యులు పాల్గొన్నారు.

రైతాంగానికి వెన్నుదన్నుగా కేసీఆర్

మరిపెడ రూరల్: తెలంగాణ రైతాంగానికి వెన్నుదన్నుగా సీఎం కేసీఆర్ నిలుస్తున్నాడని జిల్లా రైతు బంధు సమితి సభ్యులు జర్పుల కాలునాయక్ అన్నారు. రైతు రుణమాఫీపై హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని బాల్యతండా గ్రామ పంచాయతీలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి ముందుగా పాలాభిశేకం చేశారు. అనంతరం కాలునాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బానోతు వీరన్న, వీపీవో వెంకన్న, వార్డు సభ్యులు బాబురావు, మాలు, భీమా, గోల్య, వెంకన్న, జర్పుల సురేష్, జర్పుల లాలు, బానోతు నాగన్న, లక్పతి, సుమన్, లింగ, జితేందర్, సిరి, బాలకిషన్, మనోహర్, నెహ్రూ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

క్షీరాభిషేకం

బయ్యారం: రైతులకు రుణమాఫీ చేస్తూ ఉత్తర్వులు విడుదల చేయడంపై హర్షిస్తూ శుక్రవారం బయ్యారంలో సీఎం కేసీఆర్, ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ చిత్రపటాలకు రైతుబంధు సమితి ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు రేఖ ఉప్పలయ్య, సొసైటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రామ్మూర్తిగౌడ్, ఉపాధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ కోటమ్మ, ఎంపీటీసీ శైలజ పాల్గొన్నారు.

నివాళి

డోర్నకల్: కల్లుగీత కార్మికుల హక్కుల కోసం ఉద్యమించిన బొల్లగాని పుల్లయ్య పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలంగాణ కల్లు గీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్ కోరారు. మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో పుల్లయ్య వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవీ రమణ, సంఘ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమ పాలన



పార్టీలోకి ఆహ్వానిస్తున్న బలరాంనాయక్

గూడూరు: కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమ పాలన సాధ్యమవుతుందని, అన్ని వర్గాలకు న్యాయం చేకూరుతుందని మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్ అన్నారు. మండలంలోని అప్పరాజ్‌పల్లిలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొంతమంది నాయకులు కాంగ్రెస్ జిల్లా నాయకుడు మాధవపెద్ది అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బలరాంనాయక్ వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం పలువురు బాధిత కుటుంబాలకు పరామర్శించారు. ఇదేవిధంగా పార్టీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళీనాయక్ మృతుల కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్, ఎంపీటీసీ కత్తి స్వామి, బీరం శ్రీపాల్‌రెడ్డి, చంటి స్వామి, ఎండి. యాకూపాష, రసూల్, శ్రీనివాస్, చిట్టి వెంకన్న, అర్రెం వీరస్వామి, బొల్లికొండ మధుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పోరాటాల ఫలితమే రైతు రుణమాఫీ



మాట్లాడుతున్న నాగమణి

గార్ల: కాంగ్రెస్ పార్టీ పోరాటాల ఫలితంగానే నేడు సీఎం కేసీఆర్ భయపడి రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించారని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు, ఎంపీటీసీ గుండెబోయిన నాగమణి అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడారు. సీఎం కేసీఆర్ కు రైతులపై నిజంగా ప్రేమ ఉంటే గత నాలుగు సంవత్సరాలుగా క్రితమే రైతులకు రుణమాఫీ చేసేవాడని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు మోహన్ రెడ్డి, రామకృష్ణ, సత్యనారాయణరెడ్డి, వినోద, సీతారాములు, దేవ్‌సింగ్, నవీన్, ఈర్యానాయక్ పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్ఎంల ముందస్తు అరెస్టు

మరిపెడ/మరిపెడ రూరల్: డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి హైదరాబాద్ వెళ్తున్న మండల కేంద్రంలోని సెకండ్ ఏఎన్ఎంలను మరిపెడ పోలీసులు శుక్రవారం అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమను అరెస్టు చేస్తున్న క్రమంలో పోలీసులు దురుసుగా వ్యవహరించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అరెస్టు అయిన వారిలో బోడ విజయ, ఝాన్సీ, తులసి, శ్రీలత, రోజామణి ఉన్నారు.

గార్ల: రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న సెకండ్ ఏఎన్ఎంలను గార్లలో పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టైన వారిలో ఏఎన్ఎంలు పార్వతి, జయ, శాంతాబాయి, సడాలి, సునీత ఉన్నారు.



మరిపెడ: అరెస్టయిన ఏఎన్ఎంలు

దోర్నకల్: అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో వివిధ గ్రామాలకు చెందిన సెకండ్ ఏఎన్ఎంలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సెకండ్ ఏఎన్ఎంలు ఎం.సువర్ణ, ఎస్.రజితలను అదుపులోకి తీసుకుని మధ్యాహ్నం విడిచిపెట్టారు.

బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు

మరిపెడ రూరల్: మండలంలోని తానంచర్ల శివారు గంగమ్మ ఆలయం సమీపంలోని పాలేరు వాగుపై రూ.8కోట్లతో బ్రిడ్జి మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు పంచాయతీ రాజ్ శాఖ ఈఈ సురేష్ తెలిపారు. భారీ వర్షాలకు మరిపెడ మండలం తానంచర్ల శివారు పాలేరు వాగుపై పూర్తిగా ధ్వంసమై రాకపోకలు బంద్ అయిన లోలెవల్ వంతనను ఈఈ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆయా గ్రామాల సర్పంచులు, రైతులు, ప్రజల అభ్యర్థన మేరకు పునరాలోచన చేసి వాగుపై బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రభుత్వానికి నివేదించనున్నట్లు ఈఈ పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్ రామడుగు అచ్చుత్‌రావు, డీఈ రాంకోటినాయక్, ఏఈ శ్రీనివాస్, ప్రత్యేక ఏఈ సుగుణాకర్, ముకేష్, శంకర్‌నాయక్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

తీర్మానం చేయాలి

కురవి: ప్రభుత్వం వెంటనే అసెంబ్లీలో ఐటీడీఏ ఏర్పాటుకు తీర్మానం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకుడు మాలోత్ కిషన్‌నాయక్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు. శుక్రవారం మండల కేంద్రంలో సంఘం సమావేశంలో బానోత్ దేవానాయక్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. నాయకులు దేవానాయక్, రాజానాయక్, సాగర్, రమేష్ పాల్గొన్నారు.

ఎంపీ పరామర్శ

బయ్యారం: అనారోగ్యంతో మృతి చెందిన బయ్యారానికి చెందిన జర్నలిస్ట్ మద్దినేని వీరన్న కుటుంబ సభ్యులను శుక్రవారం ఎంపీ మాలోత్ కవిత పరామర్శించారు.

గూడూరు: మండలంలోని అయోధ్యపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పూజారి శంకర్‌గౌడ్ తల్లి ఇటీవల మృతిచెందగా ఎంపీ కవిత బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

సంక్షిప్త సమాచారం

జాగ్రత్తలు పాటించాలి

నెహ్రూసెంటర్: తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ఎలాంటి అగాయిత్యాలకు పాల్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని బాలల సంరక్షణ చైర్‌పర్సన్ డాక్టర్ నాగవాణి అన్నారు. తండ్రి పిల్లలకు ఎలుకల మందు తినిపించిన ఘటనలో జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడిని పరామర్శించి శుక్రవారం ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. బాలల సంరక్షణ అధికారి బి.వీరన్న, డేవిడ్ పాల్గొన్నారు.

వాహన తనిఖీలు

బయ్యారం: బయ్యారం బస్టాండ్ సెంటర్‌లో సీఐ కె.బాబురావు ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. సరైన పత్రాలు లేని వారిపై కేసులు నమోదు చేశారు. కార్యక్రమంలో బయ్యారం, గార్ల ఎస్సైలు ఉపేందర్, వెంకన్న పాల్గొన్నారు.

సరుకుల పంపిణీ

దంతాలపల్లి: మండలం పెద్దముప్పారం గ్రామంలో అమ్మఒడి అనాథాశ్రమానికి లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో శుక్రవారం బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. క్లబ్ ప్రధాన కార్యదర్శి చింతల మానస, సురేష్ జన్మదినోత్సవం సందర్భంగా పంపిణీ చేశారు. రామయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

పోటీలకు విద్యార్థినుల ఎంపిక

మహబూబాబాద్ అర్బన్: రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మానుకోట అనంతారం మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డి.అమరావతి అన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ.. ఈనెల 2న జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్‌లో విద్యార్థినులు బి.హారిక, బి.శైలజ ప్రథమ స్థానం సాధించారన్నారు.

అగ్రికల్చర్ విద్యార్థుల ట్రెనింగ్ ప్రోగ్రాం

నర్సింహులపేట: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం అశ్వరావుపేటకు చెందిన అగ్రికల్చర్ ఫైనల్ ఇయర్ విద్యార్థులు మండల కేంద్రంలోని జీపీ కార్యాలయంలో శుక్రవారం గ్రామీణ నమూనా చూపించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, ఎంపీఓ సోమ్‌లాల్, సర్పంచ్ వేముల రజిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్యశిబిరం

గూడూరు: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం ప్రభుత్వ హోమియో ఆస్పత్రి వైద్యురాలు రజిత ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్‌నాయక్ చేతుల మీదుగా అంగన్‌వాడీ పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను వేయించారు. కార్యక్రమంలో సీడీపీఓ నీలోఫర్ అజ్మీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

యూనిఫాంల పంపిణీ

మహబూబాబాద్ రూరల్: మండలంలోని జంగిలి గొండ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సర్పంచ్ పంజాల యాకసాయిలు విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ చేశారు. హెచ్‌ఎం వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిరుద్యోగభృతి ఇవ్వాలి

కురవి: తెలంగాణ శాసనసభ సమావేశాల్లో నిరుద్యోగభృతి కల్పించాలని ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర నాయకుడు నల్లు సుధాకర్‌రెడ్డి, ఏఐఎస్ఎఫ్ మాజీ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుగు కుమార్ శుక్రవారం డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్యక్రమంలో నాయకులు నాగరాజు, శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, సమ్మయ్య, తురక రమేష్, కన్నెం వెంకన్న పాల్గొన్నారు.

స్టడీ టూర్‌కు ఆర్ఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు

నెల్లికుదురు: నేటి నుంచి ఇజ్రాయిల్‌లో జరిగే ఏకో– సిస్టమ్ టాక్ ఇజ్రాయెల్ అగ్రికల్చర్ ల్యాండ్ స్కేప్‌పై నిర్వహించే అవగాహన కార్యక్రమానికి రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ భూక్య బాలాజీ నాయక్ శుక్రవారం తరలివెళ్లాడు.

సభ్యత్వ నమోదు ప్రారంభం

దోర్నకల్: స్థానిక ఎంపీపీఎస్ పాఠశాల ఆవరణలో శుక్రవారం టీఎస్ పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదును ప్రారంభించారు. పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు వెంపటి సీతారాములు ఆధ్వర్యంలో పీఆర్‌టీయూ సంఘ 2023–24 సభ్యత్వ రశీదును సభ్యులకు అందించారు. కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి డీఎస్ వినోద్‌కుమార్, సంఘం నాయకులు సీహెచ్ శ్రీధర్, కృష్ణారెడ్డి, ప్రభుదాస్, బాలాజీ, రమేష్, సంజీవరావు, శ్రీనివాస్, శేష దీపిక పాల్గొన్నారు.

సీఐకి సన్మానం

దోర్నకల్: డోర్నకల్ సీఐ బి.ఉపేందర్‌రావును ఉయ్యాలవాడ ఎంపీటీసీ సభ్యులు నున్నా మల్లికార్జున్, బీఆర్ఎస్ నాయకులు నున్నా జగన్ సన్మానించారు. శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో సీఐను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

ఎస్పీని కలిసిన ఎస్సై

మహబుబాబాద్ రూరల్: ఎస్పీ శరత్ చంద్ర పవార్‌ను శుక్రవారం మహబూబాబాద్ టౌన్ ఎస్సైగా విధుల్లో చేరిన ఎస్‌కే తాహెర్ బాబా జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

దోర్నకల్: డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ కె.నాగభవాని పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలోని వసతులకు సంబంధించి వసతులను పరిశీలించారు. కార్యక్రమంలో సర్వేయర్ వెంకన్న, వీఆర్ఏ సాయిరాం ఉన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి



మహబూబాబాద్ రూరల్: మన ఊరు–మనబడికి ఎంపిక చేసిన ముడుపుగల్ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని సీపీఐ మండల కార్యదర్శి తండా సందీప్ డిమాండ్ చేశారు. మండలంలోని ముడుపుగల్ జెడ్పీ హైస్కూల్ ఆవరణలో మౌలిక వసతులు కల్పించాలని సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం అర్ధనగ్న ప్రదర్శన, మోకాళ్లపై నిరసన చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, సతీష్, శేఖర్, సాయి, విజయ్, వినయ్ పాల్గొన్నారు.

విద్యార్థి కిడ్నాప్ వ్యవహారం సుఖాంతం

దంతాలపల్లి: మండలకేంద్రంలో గల గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న తొర్రూరు మండలం మడిపెల్లి గ్రామానికి చెందిన విద్యార్థి వేల్పుల సంతోష్ కిడ్నాప్.. విద్యార్థికి చదువు ఇష్టం లేక ఆడిన నాటకమని ఎస్సై రమేష్‌బాబు తేల్చేశారు. విద్యార్థి తల్లిదండ్రులు వేల్పుల జంపయ్య, మణెమ్మ తమ కుమారుడిని గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేశారని గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై విచారణ చేపట్టారు. విద్యార్థిని గుర్తుతెలియని వ్యక్తులు టీకా ఇచ్చి కారులో తీసుకెళ్లారని, వరంగల్ బస్టాండ్‌కు చేరగానే స్పృహ వచ్చిందని, తప్పించుకొని మామునూరు వరకు వచ్చి సోదరికి ఫోన్ చేసినట్లు తెలిపిన దానిలో వాస్తవం లేదన్నారు. 24 గంటల వ్యవధిలో కేసు చేధించినందుకు ఎస్సై, సిబ్బందిపై హర్షం వ్యక్తం చేశారు.

నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి

మహబూబాబాద్ అర్బన్: నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు రాజేష్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేట్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థుల శాస్త్రీయ విద్యా విధానంపై అవగాహన సదస్సు నిర్వహించగా రాజేష్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు రాంబాబు, ప్రకాష్, శ్యామల, లత, దేవిశ్రీ, శ్రీను పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

తొర్రూరు: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కమిషనర్ సరస్వతి అన్నారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ఆరో వార్డులో సీఐ సత్యనారాయణ, వైస్ చైర్మన్ జినుగ సరేందర్‌రెడ్డి నీరు నిల్వ ఉన్న గుంతలో ఆయిల్‌బాల్స్ వేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్, మేనేజర్ కట్టస్వామి, కౌన్సిలర్ శంకర్, నాయకులు దొంగరి శంకర్, అనిల్, మణిరాజ్ పాల్గొన్నారు.